క్లుప్తంగా

అభివృద్ధి పనులకు నిధులివ్వండి



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డిలో జరుగుతున్న అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి విన్నవించారు. ఎల్లారెడ్డిలో నిర్మాణమవుతున్న వంద పడకల ఆస్పత్రి భవన నిర్మాణం పనులు, ఆర్టీసీ బస్టాండ్, ఉప్పల్‌వాయి– బాన్సువాడ రోడ్డు, గాంధారి–చద్మల్ రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి నిధులను మంజూరు చేయాలన్నారు. దీనికి డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

అంగన్‌వాడీల్లో పోషణ పక్షోత్సవాలు



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ గ్రామంలోని 11 వార్డు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. గృహిణుల తోపాటు పురుషులకు కూడా పోషకాల విలువ తెలువాలనే ఉద్దేశ్యంతో వారి చేతనే ఆహారాన్ని వండించి పోషకాల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు సర్సారెడ్డి, మంచాల శ్రీనివాస్ యాదవ్, తోట ప్రభాకర్ తదితరులున్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి



ఎల్లారెడ్డి : వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీపీ మాధవి మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ వేసవిలో ఎట్టిపరిస్థితుల్లో తాగునీటి సమస్య ఉండవద్దన్నారు. అధికారులు వారి నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉషాగౌడ్, ఎంపీడీవో లక్ష్మీ, తహసిల్దార్ మహేందర్‌కుమార్ తదితరులున్నారు. శుక్రవారం వాటరింగ్ డే సందర్భంగా ఎంపీపీ మాధవి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలకు నీళ్లు పోశారు.

రుద్రారంలో వాటరింగ్‌డే



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మండలంలోని రుద్రారం గ్రామంలోని నర్సరీలో ఎంపీవో ప్రకాష్ శుక్రవారం మొక్కలకు నీరు పోశారు. వాటరింగ్‌డేలో భాగంగా ఎంపీవో మొక్కలకు నీరు పోశారు. నర్సరిలో మొక్కలకు ఎండిపోకుండా తగిన చర్యలను తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి సిద్దు తదితరులున్నారు.

వన నర్సీల పరిశీలన



నిజాంసాగర్(జుక్కల్) : జుక్కల్ మండలంలోని కౌలాస్, కేంరాజ్ కల్లాలి గ్రామాల్లోని వన నర్సరీలను శుక్ర వారం ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. వన నర్సరీల్లో చెట్ల పెంపకంపై కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

వెల్‌నెస్ సెంటర్ పరిశీలన



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలోని వెల్‌నెస్ సెంటర్‌ను శుక్రవారం ఎంపీడీవో నాగవర్ధన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వెల్‌నెస్ సెంటర్‌లో వసతులు అన్ని ఉన్నాయా లేదా సరిపడా వైద్య సిబ్బంది ఉన్నారా లేదా అని సంబంధిత సి బ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీవో మలహరి, వైద్యురాలు దివ్య, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

దేశానికే ఆదర్శం సీఎం పాలన



జుక్కల్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు



షటిల్ టోర్నీ విజేత జట్టుకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

- జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు
- జుక్కల్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

నిజాంసాగర్(జుక్కల్): రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి దేశానికే ఆదర్శమని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు అన్నారు. మండలంలోని జుక్కల్, బస్వాపూర్, కంతాలి, దోస్త్‌పల్లి, సోపూర్, బంగారుపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం భూమి పూజ చేశారు. తెలంగాణ రాష్ట్రం వస్తే దళితున్ని సీఎం చేస్తానన్నా కేసీఆర్ కుటుంబ పాలన చేశాడని విమర్శించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, నీటి ట్యాంకులు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పలు గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు రమేశ్‌దేశాయ్, అస్పత్‌వార్, వినోద్, రాజులు సేట్, విఠల్‌పటేల్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

షటిల్ టోర్నీ విజేత దుబ్బాక

నిజాంసాగర్(జుక్కల్) : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 15 రోజుల పాటు నిర్వహించిన ఎల్‌కేఆర్ షటిల్ టోర్నీ విన్నర్‌గా దుబ్బాక జట్టు నిలిచింది. గురువారం రాత్రి పిట్లం మండల కేంద్రంలో షటిల్ టోర్నీ ముగింపు సభలో క్రీడాకారులకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చేతుల మీదుగా నగదును, మెమొంటోలను అందజేశారు.

విజేతగా నిలిచిన దుబ్బాక జట్టుకు రూ. 11,111 నగదు, షీల్డు, రెండవ స్థానంలో నిలిచిన నారాయణఖేడ్ జట్టుకు రూ. 5,555 నగదు, షీల్డు, మూడో స్థానంలో నిలిచిన పిట్లం జట్టుకు రూ. 3,333 నగదు, షీల్డ్, నాల్గో స్థానంలో నిలిచిన దెగ్లూర్ జట్టుకు రూ. 2,222 నగదు, షీల్డ్‌లను అందజేసినట్లు టోర్నమెంట్ నిర్వాహకులు బోడ్ల బాల్‌రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అడ్వకేట్ రాంరెడ్డి, మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శపథం రెడ్డి, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

సమయాన్ని వృథా చేయవద్దు..



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు

పదో తరగతి విద్యార్థులు సమయం వృథా చేయకుండా శ్రద్ధతో చదువుకుని పరీక్షలకు సిద్ధం కావాలని వక్తలు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు, పలువురు ఔత్సాహికులు పరీక్షప్యాడ్లు, సామగ్రి అందజేశారు. విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



అన్నాసాగర్ జెడ్పీ పాఠశాలలో..



బీబీపేట టీఎస్ఎన్ఆర్ బాయ్స్ హైస్కూల్‌లో..



ఘన్‌పూర్‌లో..



అచ్చంపేట మోడల్ పాఠశాలలో..

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

మాచారెడ్డి : పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ మాధురి సూచించారు. శుక్రవారం మాచారెడ్డి,పాల్వంచ, ఎల్లంపేట సెక్టార్ల అంగన్ వాడీ టీచర్లకు ఘన్ పూర్ లోని వెలమ సంఘం ఫంక్షన్ హాల్లో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాము సూచించిన యాప్ ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయాలన్నారు. అనంతరం మూడు సెక్టార్ల అంగన్ వాడీ టీచర్లకు పోషణ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆయా సెక్టార్ల సూపర్ వైజర్లు హైమవతి,శోభ,రజిత ఉన్నారు.



మాచారెడ్డిలో ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

గృహజ్యోతి దరఖాస్తుల కోసం క్యూ



బిచ్కుంద(జుక్కల్) : తెల్లరేషన్‌కార్డు ఉన్న లబ్ధిదారులు గృహజ్యోతి పథకం కింద ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోగా కొందరికి ఉచిత కరెంటు రాలేదు. దీంతో లబ్ధిదారులు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో క్యూ కట్టారు. ప్రజాపాలనలో పెట్టుకున్న స్లిప్పు, కరెంటు బిల్లు, రేషన్ కార్డు పత్రాలు తీసుకొని దరఖాస్తు పెట్టుకోవడానికి వృద్ధులు, మహిళలు ఎంపీడీవో కార్యాలయంలో బారులుతీరారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



ఎల్లారెడ్డిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గిరిజన సంఘం నాయకులు



మద్నూర్‌లో..

ఎల్లారెడ్డి : గిరిజన కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ఎల్లారెడ్డిలోని అంబేడ్కర్ చౌరస్తాలో గిరిజన సంఘం నాయకులు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్మ సాయిబాబా, నాయకులు తదితరులున్నారు.

మద్నూర్(జుక్కల్) : మేరు కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయమని మేరు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి సంతోష్ ఉన్నారు.

దోమకొండ : ముదిరాజ్‌కు కార్పొరేషన్ ఏర్పాటును హర్షిస్తూ శుక్రవారం ముదిరాజ్‌లు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి స్వామి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పున్న లక్ష్మణ్ తదితరులున్నారు.

బాన్సువాడ : జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో బాన్సువాడలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గాదం సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

లింగంపేట(ఎల్లారెడ్డి): మేరు సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మేరు సంఘం నాయకులు శుక్రవారం మాట్లాడారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు రమేశ్, జిల్లా అధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి రఘునాథ్ ఉన్నారు.

మాచారెడ్డి : బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందున సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, సలహాదారు షబ్బీర్ చిత్రపటాలకు శుక్రవారం మేరు సంఘం ప్రతినిధులు పాలాభిషేకం చేశారు. మండల శాఖ అధ్యక్షుడు నర్సింగరావు,ప్రతినిధులు వెంకటేష్, నరేష్, స్వామి, భిక్షపతి ఉన్నారు.



మాచారెడ్డిలో..



దోమకొండలో..



బాన్సువాడలో..

మహాపాదయాత్రకు ఘనస్వాగతం



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : గాంధారి మండలం గుడిమెట్ నుంచి శుక్రవారం ఉదయం ప్రారంభమైన మహాపాదయాత్ర భూంపల్లి గ్రామ స్టేజీ వద్దకు సాయంత్రం చేరుకుంది. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ ఆధ్వర్యంలో మహాపాదయాత్రకు ఘనస్వాగతం పలికారు. గుడిమెట్ నుంచి భువనగిరి జిల్లా కొలనుపాకకు ఈ నెల 22న చేరుకుంటున్నట్లు తెలిపారు. సదాశివనగర్ మండల కేంద్రానికి రాత్రి చేరుకున్న మహాపాదయాత్రకు వీరశైవ జంగమ సమాజం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.

వంట బిల్లుల కోసం కార్మికుల ధర్నా

నిజాంసాగర్(జుక్కల్) : వంట బిల్లులు చెల్లించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిది నెలలుగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నా నెలల తరబడి నుంచి బిల్లులు రావడం లేదని కార్మికులు వాపోయారు. ప్రభుత్వం తమకు బిల్లులు చెల్లించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వంట ఏజెన్సీల నిర్వాహకులు మల్లమ్మ, గంగమణి పాల్గొన్నారు.



కూలీల హాజరు శాతం పెంచాలి



నిజాంసాగర్(జుక్కల్) : ఉపాధి హామీ పనుల్లో కూలీల హాజరుశాతాన్ని మరింత పెంచాలని ఎంపీడీవో గంగాధర్ సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. గిరిజన తండాలు, గ్రామాల్లో ఉపాధి పనులను మరింత వేగం చేయాల న్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ అధికారి అబ్బాగౌడ్, పంచాయతీల కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు ఉన్నారు.

ఆధ్యాత్మికం

శబరిమాత ఆశ్రమంలో పల్లకీ సేవ



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో శుక్రవారం భక్తులు భక్తి శ్రద్ధలతో పల్లకీ సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శబరిమాత ప్రతిమ, దివ్యసమాధి, పాదుకలను అలంకరించారు. హాజరైన భక్తులకు అన్నదానం చేశారు.

కనకదుర్గ ఆలయంలో కలశాభిషేకం



బాన్సువాడ : పట్టణంలోని శ్రీ కనకదుర్గ ఆలయంలో శుక్రవారం కలశాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రతిష్ఠాపన 21 రోజులు పూర్తయిన సందర్భం కలశాభిషేకం నిర్వహించారు. అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు మామిళ్ల రాజు, అయ్యప్ప వ్యవస్థాపకులు బెజుగం శంకర్, ఆలయ కమిటీ సభ్యులు రాజు, పుట్టి సాయిలు తదితరులున్నారు.

ప్రతి ఇంట్లో గీతాపారాయణం చేయాలి



బీబీపేట : ప్రతి ఇంట్లో గీతాపారాయణం చేయాలని, దానివల్ల భగవంతుని అనుగ్రహం పొందుతారని శ్రీ రామకోటి జపలిఖిత ప్రచారకులు శ్రీ కృష్ణానంద స్వామి అన్నారు. శుక్రవారం మండంలోని జనగామ మర్రి ఉన్నటువంటి శ్రీనివాస గాయిత్రి యోగాశ్రమం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆయన విశ్వశాంతి యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రాంచంద్ర రావు, పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

బారడి పోచమ్మకు బోనాలు..



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండలంలోని కాటేపల్లిలో శుక్రవారం బారడి పోచమ్మ పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంటి నుంచి బోనాలు, డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జాజాల, సింధేను కలిసిన గాలి అనిల్‌కుమార్





ఎల్లారెడ్డి/నిజాంసాగర్ : మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌ను బీఆర్ఎస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ తరపున ఎంపీ అభ్యర్థిగా అనిల్‌కుమార్‌ను మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించడంతో తన గెలుపునకు సహకరించాలని కోరారు. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధేను శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గెలుపునకు సహకరించాలని కోరారు.

బహుజన రాజ్యస్థాపనే నిజమైన నివాళి

బాన్సువాడ రూరల్ : బహుజన రాజ్యస్థాపన కోసం అహర్నిషలు కృషి చేసిన గొప్ప వ్యక్తి కాన్షీరాం అని అంబేడ్కర్ సంఘం సీనియర్ నాయకులు మన్నె చిన్నసాయిలు అన్నారు. శుక్రవారం బోర్లం గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కాన్షీరాం జయంత్రి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

నూతన కార్యవర్గం

బీజేపీ మండల నూతన కార్యవర్గం..



దోమకొండ : మండల బీజేపీ నూతన కార్యవర్గంను శుక్రవారం ఏర్పాటు చేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు మద్దురి భూపాల్‌రెడ్డి తెలిపారు. ప్రధాన కార్యదర్శి కూచని జగదీష్, కాల్వ అంజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు తిప్పపురం రవి, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడుగా అనుపాటి నరేందర్‌రెడ్డి, యువ మోర్చా మండల అధ్యక్షుడుగా కంది మనోజ్‌కుమార్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడుగా నత్తి గణేష్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడుగా కుర్రి శంకర్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడుగా షేక్ జానీమీయాలను నియమించినట్లు ఆయన తెలిపారు.

బీజేపీ మండలాధ్యక్షుడిగా రాంరెడ్డి



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని కల్వరాల్ గ్రామానికి చెందిన రాంరెడ్డిని బీజేపీ మండలాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శుక్రవారం ఆ పార్టీ జి ల్లా అధ్యక్షురాలు అరుణాతార నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కిసాన్‌మోర్చ మండలాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ కమిటీల ఎంపిక

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవార కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాచుపల్లి, నెమ్లి, రాముల గుట్ట తండాల్లో బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు.



బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడిగా దాసరి శ్రీనివాస్



బాన్సువాడ : బీఆర్ఎస్ బాన్సువాడ పట్టణ అధ్యక్షుడిగా దాసరి శ్రీనివాస్‌ను నియమించారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పట్టణ అధ్యక్షులుగా దాసరి శ్రీనివాస్, కార్యదర్శిగా నార్ల ఉదయ్‌ను నియమించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోహన్‌నాయక్, కృష్ణరెడ్డి, అంజిరెడ్డి, ఎజాస్, వాహబ్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

నందివాడలో బోరుబావి తవ్వకం

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని నందివాడ గ్రామంలో బోరుబావిని వేయించారు. తాగునీటి ఎద్దడిపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించి బోరు వేయించాన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గణేష్, రాజయ్య, స్వామిగౌడ్, యువకులు పాల్గొన్నారు.

ఆర్థిక రుణాలను వినియోగించుకోవాలి

రాజంపేట : మహిళా సంఘ సభ్యులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ ఏపీఎం సాయిలు అన్నారు. శుక్రవారం రాజంపేట మండల కేంద్రంలోని సాయిరాం గ్రామసంఘం ఎంపీఎస్ రాధకు పీఎం ఎఫ్ఎంఈ స్కీం కింద మంజూరైన పిండి గిర్ని గ్రౌండ్ యూనిట్‌ను ప్రారంభించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ, జిల్లా అధికారి రాజేందర్, సీసీ శ్రీనివాస్ తదితరులున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మాచారెడ్డి : మండలంలోని తడ్కపల్లిలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నాసీలాల్ సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీసీ రోడ్డు కోసం రు. 5 లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీకి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, సంతోష్, మదన్, పంతులు నాయక్ ఉన్నారు.

పెద్దకొడప్‌గల్‌లో..

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండలంలోని వడ్లం,చిన్న దేవిసింగ్ తండాలల్లో సీసీ రోడ్డు నిర్మాణనికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి భూమి పూజ చేశారు. శుక్రవారం వడ్లం గ్రామానికి రూ. 5 లక్షలు, చిన్న దేవిసింగ్ తండాకు రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభినట్లు తెలిపారు. శామప్ప పటేల్, మోహన్ తదితరులున్నారు.

వాహనదారులకు జరిమానాలు

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్‌నగర్ మండలంలోని బొగ్గు గుడిసె చౌరస్తా వద్ద శుక్రవారం సాయంత్రం స్థానిక ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి

బాన్సువాడ రూరల్ : పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సత్తాచాటాలని ఆ పార్టీ బాన్సువాడ మండల కన్వీనర్ దుర్కి కిషోర్‌యాదవ్ అన్నారు. మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పులికుచ్చతండా, కొయ్యగుట్టతండా, జక్కల్‌దాని తండాల్లో పర్యటించారు. పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, మధుసూదన్‌రెడ్డి, ఉద్దర హన్మాండ్లు, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

బేడీల మైసమ్మకు వెండి కిరీటం



నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని గోర్గల్ శివారులో ఉన్న బేడీల మైసమ్మ అమ్మవారికి శుక్రవారం కిలో వెండి కిరీటాన్ని రెడ్డిశెట్టి లక్ష్మి భాస్కర్ దంపతులు బహూకరించినట్లు ఆలయ పూజారి సంజీవ్‌రావ్‌శర్మ తెలిపారు. ఆలయ వార్షికోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారికి వెండి కడియం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.